మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెసును గెలిపించండి

## ఆచార్య రంగా విజ్ఞప్తి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్యరంగా ఆంధ్ర ప్రజానీకానికి ఇలా విజ్ఞప్తిచేస్తున్నారు:—

ఎట్టకేలకు స్వరాజ్యమువచ్చినది. భారతదేశమున కీర్తి ప్రతిష్ఠలను సంపాదించిన జాతీయ కాంగ్రెసు యీనాడు మన ప్రజలు యెదుర్కొంటున్న సాంఘిక, ఆర్థిక సమస్యలను సాధించి, ప్రజాసామాన్యమును, వివిధ ప్రభుత్వ స్థానిక తదితర సంస్థలద్వారా సేవించబూనుకొనవలసియున్నది. యీ స్వరాజ్య భారతావనియందు ప్రజానీకమును సేవించుటకు పూనుకొన్న సంస్థకు అందరి సహకారము పొందుటకూడా మన ధర్మము.

2. రాజకీయాధికారం కేంద్రీకృతమై పాశ్చాత్య ప్రభుత్వము పైననే ప్రజలు ఆధారపడవలసి వుంటే, వారి సాధారణ అవసరాలతీరవు. పైగా వారికి రాజకీయాధికారము హస్తగతముకాజాలదు. స్వరాజ్యము ప్రజాసామాన్యమునకు అనుభవము లోనికిరాదు. కనుకనే స్థానికసంస్థలకు ఎన్నికలు కావాలని అధనపు అధికారాలు యివ్వబడవలెనని కాంగ్రెసు కోరుచున్నది.

3. ఎట్టకేలకు మునిసిపలు ఎన్నికలువచ్చినవి. యీ మునిసిపాలిటీలద్వారా సాధారణ ప్రజలు, అందునా అతిపేదలైన హరిజనులు, కూలీలు, చిల్లర వృత్తుల వారికి మునిసిపలు సౌకర్యము లెంతగానో కావించవలసియున్నది. పేదలకు పాయిఖానాలు, స్నానపువసతులు, గుడ్డలుతుకొనుకాలవలు, మంచి నీటివసతులు సాధారణ కావిటరీసౌకర్యాలు, రోడ్లు, విద్యాలయములు, పఠనాలయాలు, గ్రంథాలయాలు, రాంతర్లు యేవృత్తి యేజీవనాధారములేని వృద్ధులు, అనాథలకు, అనాథశరణాలయాలు, పేదల బిడ్డలకు రక్షణాలయాలు, ఆస్పత్రులు, గర్భిణీ స్త్రీలకు రక్షణ, జనసామాన్యానికి ఆరోగ్యప్రదమగు భోజనాలుపెట్టే భోజనశాలలు, సాధారణులకు ఆటలు, పాటలు, మాటలతో జనులనానందించు సౌకర్యాలు గల్గించవలసియున్నది. యింతవనుక హెచ్చుగా డబ్బు గల్గినవారి కొరకే హెచ్చుసౌకర్యములు, అతిశ్రద్ధతో కల్గించబడుచున్నవి. వీరలైనంత త్వరితంగా, చురుకుగా, దాక్షిణ్యయుతంగా పేదల కవసరమగు అవసరాలు తీర్చుటకై కాంగ్రెసు పూనుకొనగోరుచున్నది. యీలాగు ఇట్టి సేవాకార్యముల సాధించుటకే యీనాడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు తన అభ్యర్థులను, మునిసిపల్ ఎన్నికలందు అనేక ప్రదేశములలో నిలబెట్టుచున్నది. వీరిని గెల్పించి, వారి ద్వారా తమ వివిధవర్గముల వారికి తగినట్టి సేవచేయించుకొను టద్వారా మునిసిపాలిటీల ప్రజలు పైగలరని నామనవి.

4. అభ్యర్థుల నియామకమందు వారి వారి మ్యునిసిపలుటౌను, జిల్లాకాంగ్రెసు కమిటీలవారు ఏకగ్రీవముగా సూచించిన అభ్యర్థులనే, సాధారణ పరిస్థితులందు రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు అంగీకరించిరి. అవసరమైనప్పుడుమాత్రము తగిన విచారణ చేయించి మార్పులను వీలైనంత తక్కువగానే చేసిరి. సార్వత్రికమైనంతవరకు, స్థానిక కమిటీలలో నెవ్వరైనా, ఎవరిని బలపరచిరో, వారు కోరుకున్న వార్డులకు నిలబెట్టలేకపోయారు. ఏదో యొకవార్డునకు నిలబెట్ట ప్రయత్నించిరి. మరి ప్రజాసముదాయములకు చెందిన వార్డులందు, స్థానికముగా ప్రజాసేవ చేయుటద్వారా, అచ్చట ప్రతిష్ఠగలుగుటద్వారా పలుకుబడిని సంపాదించుకొన్నవారికే టికెట్టుము గల్గుట సులభమైన, కాంగ్రెసుపై అభిమానము, విశ్వాసము గల్గిన ప్రజలే అన్నివార్డులందున్నారనే విశ్వాసము మాకు కలదు. కనుకనే నిలబడదగిన వారిని, వీలైన యేవార్డులందు గెల్పినను పరవాలేదని, విశ్వాసముతో ప్రజానీకముపై భారమువేసి, నిలబెట్టితిమి. అందులకు అభ్యర్థులు, ఆయా వార్డులందలి ప్రజలు రాష్ట్రసంఘమునం దభిమానముంచి, యేవైన కొలది అసంతృప్తి యెందులకైన గల్గుతో దాన్ని పోద్రోసి, తమకు నిలబెట్టబడిన అభ్యర్థులనే బలపరచి, గెల్పించ ప్రార్థితులు.

5. ప్రభుత్వమిచ్చిన వ్యవధి చాలతక్కువగుటచే, అందరి ప్రజాసేవకుల అభిప్రాయాలుకూడా కనుగొని స్థానిక కాంగ్రెసు సంఘాలు వారి శిఫారసులను నిండుగా వర్తులుచేయ బూనుకొనలేక, అవసరములేని సీటులకు స్థానిక కాంగ్రెసువారిచే నిర్ణయించబడిన అభ్యర్థులనే, అంగీకరించవలసి వచ్చినందులకు, ప్రజలు మరోవిధముగా తలచక, అందరిని గెల్పించ ప్రార్థితులు.

6 యింతవనుక కాంగ్రెసువారై యుండి, తమ వంతము నెగ్గలేదనే దురహంకారముతో, క్రమశిక్షణ నతిక్రమించి, కొందరు కాంగ్రెసు అభ్యర్థిత్వ దరఖాస్తునందు రామొనర్చిన వాగ్దానాన్ని భంగపరచి, కాంగ్రెసు అభ్యర్థుల నెదిరించు అదర్శకార్యమునకు పూనుకొన్న అభ్యర్థులను కాంగ్రెసు విద్రోహులుగా పరిగణించి, వారికేవిధమైన తోడ్పాటునివ్వక, రాష్ట్ర కాంగ్రెసువారిచేత నిలబెట్టబడ్డ అభ్యర్థులకే తమ ఓట్లనివ్వవలెనని ఓటరుమహాశయులకు నావిజ్ఞప్తి.


7. డబ్బుగలవారినె, పెద్దవృత్తులందున్న చదువు కొన్నవారినే నిలబెట్టిరనే దుష్ప్రచారమునకు యే ఓటరును మోసపోరాదు. రైతులు, కూలీలు, పేదల నాలకొరకై ప్రత్యేక శ్రద్ధచేయాలని కంకణము గట్టుకొన్న యీనాటి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము వారు, కావాలని ధనికులను, కులమతలహంకారము చెందు విద్యాధికులను ప్రత్యేకముగా ప్రోత్సహించుచుండని యెవ్వరు నమ్మగలరు. ఐతే గ్రామాంలో రైతులు, కూలీలు, చేతివృత్తివారు అత్యధిక సంఖ్యలైవుంటే, బస్తీలలో వర్తకులు, చదువుకొన్నవారు మధ్యతరగతి ప్రజలు, పాటకపుప్రజలు ప్రబలంగా వున్నారు. వారందరికి తగినంత ప్రాతినిధ్యము యిచ్చుట అవసరం. పైగా ధర్మము. ఐతేవాక్క అకాళంగము మాత్రముగల్గినది. పేదలైన పాటక ప్రజాను సేవకులకు తగినంతమందిని అభ్యర్థులుగా నిలబెట్టలేకపోతిమి. దీనికి ప్రధానకారణము వారి తరుఫున తగినంత ప్రచారముచేయుటకు, యెన్నికల ఖర్చులకు ధనము వసూలుచేసిపెట్టుటకు వ్యవధిలేకుండుటయే. ఐనప్పటికి, పేదలనులకు, శ్రామికులకు ప్రత్యేక సేవచేయుంచుటకై రాష్ట్ర కాంగ్రెసు సంఘము దీక్షవహించినది. గనుక యీలోటును దాలవరకు పూర్తిచేయుంచ గలమను ఆశగలదు.

8. కనుక ప్రజాసామాన్యమంతా కాంగ్రెస్ యొక్క ఆశయములు, ఆదర్శములందు విశ్వాసముంచి, రైతుకూలీ ప్రజారాజ్యము సాధించుటలో యీ చిన్నయెన్నికలుకూడా ప్రప్రథమంపు ప్రయత్నమని తలంచి, కాంగ్రెసునకు యీ మ్యునిసిపలు యెన్నికలందు అఖండవిజయము చేకూర్చి బలపరచి మునిసిపలు ప్రజాసేవకై కాంగ్రెసు యేర్పరచు కార్యక్రమాన్ని సాధించుటకు తోడ్పడ ప్రార్థింతును,

మహాత్మాగాంధీకి జై  
రైతుకూలీ ప్రజారాజ్యానికి జై,  
స్వతంత్ర భారత్ కు జై!


D.C.M. 91.



పొగాకు మీ పంటలకు అధిక ఆదాయము నొసగూర్చును. కాని ఏటేట పొగాకు నాటడమువల్ల భూమియొక్క లవణసారములు తగ్గిపోయి హీనజాతిమొక్కలు మొలుస్తాయి.

అందుచే కోల్పోయిన లవణసారములను తిరిగి ఒసగూర్చుటకై భూమికి డి. సి. ఎమ్. సూపర్ ఫాస్ఫేటువేసిన వేరులకు బలమునూ విశేష ఆకుల సమృద్ధియూ కలుగజేయును.

ధాన్యములు, అపరాలు, వరి, టీ, కాఫీ, రబ్బర్, చెరకు, ఆలుదుంపలు, పండ్లు, కూరలు, పశుగ్రాసములు, దుంపకూరలు పండించే భూములకు డి. సి. ఎమ్. సూపర్ ఫాస్ఫేటు ముఖ్యంగా సిఫారసైనది.

మీ భూమిని తిరిగి సారవంతంగా చేయటానికి

డిసిఎమ్

సూపరు ఫాస్ఫేట్లు

మీ భూమిని అధికసారవంతం చేయుడు.

సూపర్ ఫాస్ఫేటును గురించిన వివరాలకు దరలకూ

ఈక్రింది అడ్రసుకు వ్రాయుడు:

డి. సి. ఎమ్. కెమికల్ వర్క్సు, పోస్టుబాక్సు నెం. 211 నజాఫ్ఘర్ రోడ్డు, ఢిల్లీ.

మీధనమునకు భద్రత !త్వరపడుడు

—ప్రతిసంవత్సరము మంచిలాభము పొందుడు—
గొప్ప ఆదాయమును పొందుటకు మంచి తరుణము!

పబ్లిక్ కన్‌సరన్

# ఆంధ్రపిక్చర్స్ కార్పొరేషన్

(లిమిటెడ్)

1 వ లైను—అరండల్‌పేట, గుంటూరు.

**మూలధనము 500000 అయిదులక్షలరూపాయలు—జారీచేయుటకు నిర్ణయింపబడిన మూలధనము 5 లక్షలు.**

షేరు 1కి రూ. 50. దరఖాస్తుతో అడ్వాన్సు రూ. 10. అలాట్‌మెంటు తదుపరి షేరు 1కి రూ. 15. బ్యాలెన్సు రూ. 25. డైరెక్టర్లు కోరినప్పుడు—5 షేర్లు తీసుకొనువారికి కార్పొరేషనులో వోటింగ్ హక్కు గలదు. 10 షేర్లు అంతకుపైన కొనువారు డైరెక్టరుగా యలక్షనులోవచ్చుటకు అవకాశమున్నది.

## విజ్ఞప్తి

పై కార్పొరేషను యిటీవల నూతనముగా మన ఆంధ్రజిల్లాలలో పబ్లిక్ (గవర్నమెంటువారివల్ల యీకార్పొరేషన్ అందరు యిండియా కంపెనీస్‌ఆక్టు 1913 ప్రకారం నెం 3 గా) రిజిష్టరు కాబడినది.

యీకార్పొరేషనువారు ఆంధ్రదేశంలో పేదలకు ధనికులకు మిక్కిలి అందుబాటులోయుండులాగున స్వల్పమొత్తమునకే షేర్లు నిర్ణయించియున్నారు. ఆంధ్రులు అందరు యీకార్పొరేషనుయందు అభిమానముంచి ఆంధ్రులలో, విద్యావిజ్ఞానము, కళ మొదలగునవి ప్రచారము చేయుటకును, కవులు, గాయకులను, నటకులు మొదలగువారు గొప్ప మహనీయులు పండితులు మొదలగు మన ఆంధ్రులు పట్టణములయందు, చిన్నచిన్న కుగ్రామములయందు నివసించుచూ నివురుగప్పిన నిప్పు చందంబున ప్రకాశహీనులైవున్నారు. కావునను, అట్టి కొరతను తీర్పదలచిన మాకార్పొరేషనుకు తోడ్పడి వృద్ధిరించవలెను.

మనదేశములో యిట్టి చలనచిత్ర పరిశ్రమ విశేష ధనాదాయకరమైనది. అట్టి ఆదాయకరమునకేగాక దేశసౌభాగ్యమునకు, చరిత్రకు, విజ్ఞానమునకు, వేదాంతమునకు, ప్రచారమునకు, సంఘీభావమునకుకూడా వుపయోగించగలదు.

పూర్వము మనదేశమును పాలించినరాజులు దేశమందు ప్రజలలో విద్యావిజ్ఞానము, కళ, నటకులను, గాయకులను, గొప్పకవులను మొదలగువారిని ఆదరించుచుండిరి. అట్టి పోషణ జరుగకుండుటచే ఎట్టిమహనీయులు ఎచ్చటవున్నది తెలుసుకొన వీలులేకయున్నది.

ఇతర దేశములయందు తయారగు చిత్రముల సంఖ్యలో 1/6 వంతు మనదేశమందు తయారగుచున్నవి. మన ఆంధ్రరాష్ట్రమందు అసలే లేవు. ఆంధ్రులు పౌరాణిక, సాంఘిక, వైజ్ఞానికంగా అనేక చిత్రకథల చలనచిత్రములను తయారుచేయుటకు దూరదేశములైన బొంబాయి మొదలగు ప్రదేశములలో స్టూడియోలపై ఆధారపడి తీరనివ్యయ ప్రయాసలకు గురియై యున్నందులకు మన ఆంధ్రసోదరులు లజ్జపడవలసియున్నది. అట్టి కొరతను మన ఆంధ్రులు యిప్పటికైనా గుర్తెరిగి యిప్పుడు మాచే నిర్మింపబడిన కార్పొరేషనుయందు పూర్తి అభిమానముంచి అభివృద్ధిలోనికి తీసుకొని రావలెను

## కార్పొరేషనువారి ముఖ్యోద్దేశములు

1 ఆంధ్రదేశములో బెజవాడ సమీపమున కృష్ణానదీతీరమందు ఫిలింస్టూడియో, నిర్మించుట—

2 చలనచిత్రములు తీయుట—

3 తయారుకాబడిన వివిధ చలనచిత్రములను ప్రదర్శించుటకు టూరింగ్‌సినిమా టెంటులను ప్రతిజిల్లాయందు చిన్నచిన్న పల్లెలందు సైతము ఏర్పరచుట—

4 యితరులవల్ల తయారుకాబడిన చలనచిత్రములను తెప్పించి సరసమైన పర్సెంటేజితో ప్రతిసినిమాహాలుకు యిచ్చుట—

5 సినిమా సంబంధమగు రేడియోలు, గ్రామఫోనులు, ప్రొజక్టర్సు, యింజన్లు వగైరా యావత్తు పరికరములు షేరుహోల్డర్లకు ప్రత్యేక ధరలకు యిచ్చుట—

6 సినిమాహాలులేని చిన్నగ్రామములందు పర్మనెంట్ హాలునిర్మించుట— యింకా అనేక సినిమా సంబంధమైన యావత్తు వ్యాపారము చేయబడును— షేరుహోల్డర్లు, మంచి ఆదాయము పొందుటకు అవకాశము కల్గియున్నది— పై కార్పొరేషనులో షేర్లు పూర్తికాకముందే మీదరఖాస్తుల పంపి లాభములు పొందండి—

## ప్రస్తుతము తీయబోవు చలనచిత్రములు.

దాస్యవిముక్తి—సవతిపోరు—గర్వభంగం—శ్రీకన్యకాపరమేశ్వరీమహాత్మ్యం— సాంఘిక పౌరాణిక చిత్రములలో నటించుటకు అనుభవముగల్గిన నిపుణులగు నటీనటులు కావలెను. తమ యోగ్యతాపత్రములను ఛాయాచిత్రములతో దరఖాస్తులు వెంటనే పై కార్పొరేషనువారికి చేరులాగున పంపుకోవలెను. వివరములు యీదిగువ బ్రాంచిఆఫీసులనుండిగాని కార్పొరేషను వుద్యోగులనుండిగాని తెలుసుకొనగలరు.

N. B లోగడ నటులనిమిత్తం పంపుకోబడిన దరఖాస్తుదారులకు యింటరువ్యూతారీఖు త్వరలో తెలుపబడును. అప్పుడు కార్పొరేషను ఆఫీసులోహాజరై సెలక్షనులో పాల్గొనవలయును. సెలక్షనులో ఆమోదంపొందు నటీనటులనుమాత్రం చలనచిత్రపరిశ్రమునకు తీసుకొనబడును. ఆలసించక వెంటనే దరఖాస్తుబంపి తమపేరులనురిజిష్టరు చేసు

సినిమాప్రదర్శనములకు పనికివచ్చు పౌరాణిక-సాంఘిక గాథలను వ్రాయుకవులనుకూడా తగు అభివృద్ధిలోనికి తెచ్చుట మా ఆశయము.

చలనచిత్రములకు పనికివచ్చు మంచికథలు, పాటలు తయారుచేసిపంపిన కవులకు బహుమానముయివ్వబడును.

## బ్రాంచ్ ఆఫీసులు

1 వై. యస్. ఆర్. ఆంజనేయులు, తిరువూరు.
2 వి. హనుమంతరావు. కర్నూలు.
3 బి. నరసింహమూర్తి. నిడుదవోలు.
4 ఎ, నారాయణరావు. బాపట్ల.
5 జి. సీతారామయ్యగుప్త, చిలకలూరుపేట.
6 పెనుమాక సూర్యనారాయణగారు. చీఫ్ఏజెంటు, ఉత్తరసర్కారు.
7 కంచర్ల శివరామయ్యచౌదరి, విజయనగరం—C/o హూర్హౌయేటర్.
8 వి. వీరభద్రరావు. (x Rin) విశాఖపట్టణం. C/o హూర్హౌయేటర్.
9 (దశావతారము ఫిలిం మ్యూజికల్ డైరెక్టరు అయిన)
వి. జె. గోపాలసింగ్. ఆర్గనైజరు, గుంటూరు.

## సెక్రటరీ

కె. వి. రాధాకృష్ణమూర్తి. B. Com. A. C. C. S. London.

## అకౌంటెంట్

వి. హెచ్. వి. య. ప్రసాదరావు, చీరాల.

## ప్రతినిధులు

1 పోగుల కామయ్య. (Camp) పెళ్ళూరు, వంగోలుతాలూకా,
2 యం శ్రీరాములు, కారుమూరు - రేపల్లె తా॥
3 మంచాల ఆనందరావు. మునిపల్లె, బాపట్ల తా॥
4 పి. దేవదానం, బాపిస్టుపాలెం - బెజవాడ.
5 బి. పుల్లయ్య, బ్రాడీపేట - గుంటూరు.

## ప్రత్యేక ప్రతినిధులు

1 కామరాజు రామమోహనరావు—పేరాల
2 అన్నం ఆదినారాయణ—దేవపూడి,
(గుంటూరుజిల్లా విద్యార్థికాంగ్రెస్ కార్యదర్శి)
3 పంకమామిడి రామచంద్రరావు—చీరాల
4 వేలమూరి విశ్వేశ్వరశాస్త్రి—చీరాల
5 నందిరాజు సూర్యనారాయణ—వేటపాలెం
6 బుదరాజు వాసుదేవమూర్తి—
(చీరాల ప్రొడ్యూసర్స్—కస్తూరమ్మ కో. సొ. డైరెక్టరు)
7 లంకా నరసింహం—ముండ్లమూరు (దర్శి తా॥)
8 అబ్బూరి పట్టాభి—భట్టిప్రోలు

కె. యల్. నారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్

Telegrams: BEAUTY
GUNTUR.

N. B: పై కార్పొరేషను కలపున ముఖ్యమైన పట్టణములలో, జిల్లాలలో బ్రాంచిమానేజర్లు, యేజెంట్లుకావలెను. బ్రాంచిమానేజరుకు ప్రతినెల రు. 250. యేజెంట్లకు రు. 62–8–0. జీతము యివ్వబడును. షరతులకు వెంటనే వ్రాయుడు. కొద్దికాలముమాత్రమే గలదు.


Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 Dandavari St. & 99 Thipparajuvari St, Nellore.